
# నేమీద ఒట్టు.

కొమ్మూరి పద్మావతీదేవి





ఆ పల్లెటూరికల్లా. ఉన్న గుడిశెలలో పెద్దదీ. తోట అర్థీ ఉన్నదీ. రామయ్య ఇల్లు. తెల్లారిలేస్తే పాడీ. పంటా. వంటా. వార్పూ. ఒక్క నిమిషం తీరికన్నమాటలేనిది చంద్రమ్మ.

ఉన్నది ఒక్క ఆడపిల్ల. దాన్ని కాస్త కలిగిన ఇంట్లో పడెయ్యాలని చంద్రమ్మ ప్రతీరోజూ రామయ్యతో పోరుపెడుతూనే ఉంటుంది. పట్టుమని పదేళ్ళన్నా నిండని కాసులుకి ఇప్పుడేం తొందరే అంటూ నవ్వేస్తాడు రామయ్య.

ఆ వీధివేఉన్న రంగన్న మేకల్ని తోలుకు వెళుతుంటే, తన రెండుమేకల్ని. నాలుగు పిల్లల్ని "శ్, శ్," అంటూ, నోటితోనే తరిమి తరిమి, పరుగులు తీస్తూ వరుగెత్తుతూ ఉంటుంది కాసులు. రంగన్నకీ కాసులుకీ ఎన్నికబుర్లో. చెరుకుగడని పళ్ళతో పీకి తింటూ చిలిపిగా రంగన్నని ఎక్కిరిస్తూ నవ్వుతూ ఉంటుంది కాసులు, సినిమా పాటలు, కూనిరాగాలూ ఆటలు, ఆటలు ఇద్దరికీని. కాసులుకి కోపం వచ్చిందా అంటే మూతి అదోలా పెట్టేసి "ఛీ. పో" అనడం అలవాటు. ఆ కోపం, ఆ మాటలూ అనిపించుకోవాలని రంగన్నకి ఆశ. ఇంచుమించు ఒకే ఈడులోఉన్న ఆ ఇద్దరూ రోజులు, వారాలు, నెలలు, ఏళ్ళు ఆడుకుంటూ, పాడుకుంటూ, పావురాల్లా ఎగురుతూ తిరగడానికి అలవాటు పడ్డారు.

"కాసులూ! చెప్పేది నీకే! బజారున పడి తిరగవద్దనలే" అంటూ ఒక్క కసురు కసిరేసరికి కాసులు అలాగే నిలబడిపోయింది. వయసు వచ్చినపిల్ల, గుమ్మం దాటరాదనే ఆంక్షపెట్టే సరికి, కళ్ళనీళ్ళతో కటికనేలమీద కూచుండిపోయింది కాసులు.

"లేలే! లేచి. ఇంట్లో పనులు చూడు నా తల్లివికాదూ?" అంటూ తల్లి లాలించే సరికి. కాసులుకోపంఆగలేక "ఛీ పో" అంటూ లేచింది.

"అదే అదే. ఆ ఛీ పో" ఇంకతగ్గించు. "నేనయితే తల్లిని గనక, సరిపోయింది. రేపు అత్తారింట్లో ఇలాగ అన్నావా చెంపలు పగలేస్తారే." అన్నది చంద్రమ్మ నవ్వు ఆపుకుంటూను.

ఆ సంధ్యచీకటిలో పరాగ్గా నడుస్తూ వస్తూన్న కాసులుకి రంగన్న యెదురయాడు. ఒళ్ళంతా సిగ్గుతో అలా ముడుచుకుపోయి ఒక చెట్టుచాటున నిలబడి ఓరగా చూసింది. కాసులు నడకయిట్టే గుర్తుపట్టిన రంగన్న "ఏం కాసులు, కళ్ళకే కరువయిపోయావు. ఏం సంగతి! పెళ్ళికూతురిలా అంత సిగ్గేం?"

"ఛీ. ఛీ. పో"

''ఎన్నాళ్ళయిందే నన్నిలా కసిరికొట్టి. రేపు సంతకొస్తావా ! మంచి సంగతి కాసులూ."

"అమ్మతిడుతుంది. రాను "

"రమ్మంటే. నీకో రహస్యం చెబుతానే" అంటూనే వస్తూన్న గుంపులో కలిసి రంగన్న వెళ్ళిపోయాడు. ఎటువెళ్ళేందుకు కాళ్లాడక కళ్ళప్పగించి రంగన్న వెళ్ళిన దారే చూస్తూ నిలబడింది కాసులు.

"చీకట్లో ఈ చెట్టుకిందేమి చేస్తున్నావే" అంటూ చంద్రమ్మ విసురుగా రావడంతో కాసులు కాళ్ళు తల్లివెంట నడిచాయి. మనస్సంతా సంతకి వెళ్ళడం, రంగన్నని కలుసుకోడం ఇవే ఆలోచనలు. పట్టరాని ఆనందం కాసులుకి.

● ● ●

"బాగా కలిగినవాళ్ళే. ఎటూ ఏలోటూలేదు. ఒక్కడే కొడుకు." సరే అని చెప్పేశా"

"అంత తొందరేం! ఈళ్ళే నే ఉన్నారుకదా. కాస్తఆగి చెప్పరాదా అంట."

"ఎందుకూ. ఆగడం? పదిహేను నిండాయో. ముసిలిదవు తుందో అనే గదే రోజూ నీ గోల."

"అవునూ. గోల పడ్డాను గనకే. చూశారూ. జాతకాలు చూడొద్దా! ఇంకా...."

"ఇంకాలేదు,గింకాలేదు.అన్నీ చూశానే. వచ్చేనెలే లగ్నం పెట్టేశాం కూడాను"

"అయ్యో! అన్నీ ముగించేశారా! ఒక్క మాటన్నా చెప్పలేదేం:"

"చెబుతున్నాగా!నీకూ చాలా ఇష్టమయిన వాళ్ళేగదా. ఇంకేం! ఇంకా .... ఇంకా అంటావేం?"

"డబ్బు అదీ అన్నీ చూడొద్దా?"

"అదా నీగోల! అంతా వాళ్ళదేనే. పిల్లని ఇస్తే చాలని కూచున్నారు. ఆ పిల్లాడికి కాసుల్నే చేసుకోవాలని పట్టుట. నేను నిన్ను అడిగాననే."

"ఆ....పోదురూ." మరీ చిత్రం మాటలు." అంటూన్న చంద్రమ్మ ఒక్కసారిగా ముప్పయి ఏళ్ళ కిందట తన చిన్నతనం. తనే కావాలని రామయ్య పట్టుదలా అన్నీ అలా అలా కళ్ళల్లో మెదలి ఆనందంతో, గోడపట్టుకుని సర్వం మరిచిపోయి నేల చూస్తోంది.

"ఇదేనే. ఈ ఎల్చోడం నీకెంత అందం అనుకున్నావు" అంటూ రామయ్య భుజంమీద చెయ్యి వెయ్యగానే తుళ్ళిపడి సిగ్గుతోతలతిప్పి ''ఏం పనులవి ? చిన్న తనం చిలిపిపనులు యింకా పోలా ?" అంటూ అందెల చప్పుడుతో అడుగులు చకచకా వేస్తూ లోపలికి వెళ్ళిపోయింది.

రామయ్యపొగాకు ఈనెలుతీస్తూ. ''పిచ్చి పిల్ల. ఎలా బతుకు తుందో." అనుకుంటూ నులకమంచంమీద జారగిలపడి దూలాల వంక చూస్తూ కళ్ళు తుడుచుకున్నాడు.

● ● ●

సంతలో జనం నేలనించి పుట్టినట్లుగా గుంపులు గుంపులుగా తిరుగుతున్నారు. మిఠాయి దుకాణాలు, గాజులు, పళ్ళు, బట్టలు, నేలంతా, పరిచినరకరకాలబొమ్మలు అమ్మేవాళ్ళ కేకలు, అడిగేవాళ్ళ అదలింపులు, పిల్లల ఏడుపులు, గోలగా ఉంది సంత అంతా. అటు ఇటు వెతుక్కుంటూ జనాన్ని తోసుకు తిరుగుతున్నాడు రంగన్న. బట్టలన్నీ పరచి వేలంవేస్తున్నారు ఒకచోట. ఆ గుంపులో జొరపడ్డాడు రంగన్న.





నన్న కోరమీసాలతో, అందరికన్నా మంచి బట్టలతోఉన్న ఒక కుర్రవాడు జేబులోంచి నోట్లదొంతర తీసి రెగ్గకొనే స్తున్నాడు. రంగన్నని చూడగానే, తల ఎగరేసి "ఏం రంగన్నా, ఏదన్నా పాడు ?"

" ఏమిటి అన్ని కొనేశావు ? ఏం సంగతి కిష్టా ? చీరెలు, రవికలూ, ఏట్రా సంగతీ"

"నీకింకా తెలియదా ! కాసులుకిరా ఇవన్నీ. వచ్చేనెలే లగ్నం" అంటూ అదోలా చూశాడు కిట్టు. రంగన్న పైకండువాతో ముఖం తుడుచుకుంటూ, ఆరిపోతున్న గొంతుక సరిచేసుకుని కాస్త పొడిగాదగ్గి "ఏవిటీ సంగతీ ! మంచి పిట్టనే పట్టావే"

"నే పట్టిందేవిటిరా ! అంతా మావాళ్ళే కుదిర్చేశారు." అంటూ జరీ కండువా మడిచాడు.

తొందరపని ఉన్నట్టు అక్కడినించి తొందరగా వెళ్ళిపోయాడు రంగన్న. ఏదోవస్తువుని పోగొట్టుకున్నవాడిలా పిచ్చిగా చూస్తూ నడిచేవాళ్ళకి అడ్డువెళ్తూ దారే మరిచాడు. గాజుల కొట్టుదగ్గిర నిలబడిన కాసులు రంగన్నని చూసి పిలవాలని మళ్ళీ గొంతురాక మూగదానిలా అతన్ని వెంబడించింది. దూరంగాఉన్న ఒక ఎద్దులబండి దగ్గిర రంగన్న నేలమీద కూచున్నాడు. భుజంమీద చెయ్యివేసి పక్కనే కూచుంది కాసులు. రంగన్న ఉలిక్కి పడ్డాడు.

"ఏం ? పలకవు?"

"ఇందా పూసలదండ."

"ఛీ. ఫో. ఇందుకా రమ్మంది."

కాసులు ముఖాన్ని తేరిపారచూసి ఆగలేక "నాదగ్గిరెందుకే నీదాపరికం. వచ్చేనెల పెళ్ళిఅని మాటన్నా చెప్పావా ?"

"పెళ్ళా ! నాకా ? ఛీ పో."

"చాల్లే! ఇప్పుడేగా. కిష్టా చెప్పాడు పెళ్ళని."

"ఏకిష్టా !"

''అబ్బా ! ఎంత నంగనాచివమ్మా; చాల్లే వగలు.'' కళ్ళనిండా నీళ్ళతో నేల మీద గడ్డితో రాస్తూ, యెవ్వరున్నదీ ఆలోచించకుండా, రంగన్న భుజంమీద తల ఆనించి ఏడ్చింది కాసులు.

''నాకు తెలియందే, నన్నే అంటావేం ! నీమీద ఒట్టు. ఛీ ఫో."

''ఛీ పో ! ఏడవకే, దూరంగా జరుగు. ఎవరన్నా చూస్తారూ ?''

''చూస్తే చూడనీ ! నిన్నే కట్టుకుంటా. నాకింక...."

''ఏడవకే వెర్రిపిల్ల ! నామాట వినూ. నేనూ నిన్నే కట్టుకుంటా. ఆరు నూరవనీ నూరు ఆరవనీ. నీమీద ఒట్టు.''

''మరి మాటలెందుకూ ! నీ ఇంటికి తీసికెళ్ళి నన్ను కట్టుకో. నే కాదన్నానా?'',

---

● ఒకడు "ఏమండోయ్, మీకు కవలపిల్లలు పుట్టారుటగా? ఆడపిల్లలా, మొగపిల్లలా?"

మరొకరు పెద్దమనిషి : ''ఒక ఆడపిల్ల, ఒక మొగపిల్లడు అనుకుంటాను. ఉహూ. ఒక మొగపిల్లడు. ఒక ఆడపిల్ల అనుకుంటాను."

''ఇంట్లో ఎవరున్నారే కాసులూ, అంతా నేనే. ఏ ఊరన్నా పోదామా!'' అన్నాడు కాసులు కళ్ళనీళ్ళు తుడుస్తూ.

''చెప్పు. యెక్కడికి రమ్మన్నా వస్తా.''

ఒక్క నిమిషం ఆలోచించి చేతులో ఉన్న బూందిపొట్లం విప్పి కాసులు చేతిలో కాస్తపోసి, తనూ ఇంత నోట్లో పోసుకుని కరకరా తింటూ.

"ఈ ఊళ్ళో మనం వేరే బతకలేం కాసులూ. ఎల్లుండి ఆదివారం రాత్రికి సరిగ్గా ఏడుగంటలబస్సులో వెళ్ళిపోదాం. నీమూటా, ముల్లె సర్దుకు వచ్చెయ్యి. అనుమానం రాకుండా చిన్నమూట తెచ్చుకో. చెట్టుక్రింద నిలబడు."

"నిజంగానా! రమ్మంటావా? చెప్పు? ఛీ, ఛో."

మాట అనడం ఒకటీ, మళ్ళీ ఇంకొకటీనా? తంకెణగా వచ్చెయ్యి. తెలిసిందా! ఏదీ చేతిలో చెయ్యెయ్యి." ఎందుకే నీచెయ్యి చల్లగాఉందీ? భయంగా ఉందా?"

"ఛీ, ఛో, ఎప్పుడూ ఇంతే. భయం నాకా! నువ్వువక్కనుంటే నాకేం భయం.

మరింక పోతా, రంగన్నా! అమ్మ తిడుతుంది. సరీగ్గా నువ్వు చెప్పిన వేళకి వస్తాన్లే'' అంటూ, అతి సంతోషంగా కాసులు జనంలో కలిసి వెళ్ళిపోయింది. రంగన్న నిలబడినవాడు అలాగే బండీ చక్రాన్ని పట్టుకుని ముఖం తుడుచుకుంటూ తనలో తను ఏదో గొణుగుతూ ఉండిపోయాడు యెంతోసేపు.

''సంతకి వెళతానని ఒక్కమాటన్నా చెప్పకుండా యింతరాత్రికి వస్తావుటే?''

"గాజులు కొనాలని వెళ్ళానమ్మా. సీతి తమ్ముండే."

"ఏసీతే! సీతి ఊళ్ళోనే లేదే! అబద్ధాలు కూడా మరిగావా?"

''ఏమిటే. ఆగోలా!'' అంటూరామయ్య రావడంతో తల్లీ కూతురూ ఆగిపోయారు.

"చెప్పకుండా చెయ్యకుండా సంతకివెళ్ళి యిప్పుడు దిగింది ఈ అమ్మవారు. ఎలా అంట?"

"వెళితే వెళ్ళింది లేవే! ఇంకెన్నాళ్ళ? ఇంక ఉంటే ఒకనెల మనఇంట్లో. దాన్నెందుకే కసురుకుంటావు?"

చంద్రమ్మకి మరి మాటరాలేదు. కళ్ళు తుడుచుకుంటూ గొడ్లసావిడిలోకి పోయింది.

కాసులు కన్నీళ్ళతో మేకపిల్లని ఒళ్ళోకి తీసుకోడం రామయ్యచూసి...."నీకొక్కవల నినవన్ని నీతో తీసికెళ్ళే వెర్రిపిల్లా?" అంటూ వీధి అరుగు దగ్గరకి వెళ్ళాడు.

అన్నీ అర్థం చేసుకున్న కాసులు ఈ ఇంటినీ తల్లినీ, తండ్రినీ ఒక్కసారిగా ఒదిలి వెళ్ళడం బాధగా అదోలా అనిపించి వెక్కి వెక్కి ఏడుస్తూ మేకపిల్ల ఒళ్ళంతా కన్నీళ్ళతో తడిపేసి కుప్పలా కూలపడిపోయింది. తను వెళ్ళే మార్గం తెలియని తల్లి, తండ్రి, తనకోసం పడే ఆ దిగులూ అదీ తలుచుకుంటే ఎంతబాధ! రెండురోజుల్లో ఈ ఇంటినీ అందర్నీ విడిచి వెళతానని వాళ్ళకి తెలియదే అనే ఆ రంపపుకోత బాధతో కుమిలి, కుమిలి, ఏడ్చి నేలమీద అలాగే నిద్రపోయింది.

• • •

సన్నని వానతుంపరలలో చల్లగా వస్తూన్న చెమ్మగాలిలో చాటు చాటున చంకలోమూట గట్టిగా పట్టుకుని కాసులు




నడుస్తూంది. వెనక్కి, వెనక్కి తిరిగి తిరిగి చూస్తూ, కన్నీళ్ళు తుడుచుకుంటూ వెళుతూన్న కాసుల్ని ఊహించి రంగన్న చూశాడు. చిన్నగాఉన్న చేతిలోని సంచీ రంగన్నకి చాల భారంగా, బరువుగా తోచింది. సరీగ్గా బస్సుదగ్గిర చెట్టుకింద నిలబడి ఓరగా అటు ఇటు రంగన్నకోసం వెదికిపోతూ చూస్తోంది కాసులు, ఒకటిరెండు

బస్సులు గానూ వస్తాయి వెళతాయి, వెళ్లాయి. రోష్ట ధూళితో కాసుల ముఖం ధూళితో ని[illegible].

రెండు అడుగులు ముందుకి వేసిన రంగన్న ఎందుకో ఒక్కసారిగా ఆగిపోయాడు. ఎదురుతెన్నులు చూసీచూసీ, రాత్రి 9 గంటలకి ఇంటివేపు తిరిగింది కాసులు కన్నీళ్ళతో. పెద్ద ఇంటి కోడలు కాబోతూన్న కాసుల్ని తన వెంట తీసికెళ్ళి ఆమె జీవితం, పాడు చేయదలుచుకోలే. కాసులు సుఖాన్నే, ఆశిస్తూ వెనక్కిమళ్ళాడు రంగన్న అమిత బాధతో.

● ● ●

రైలు బుసలు కొడుతూ, ప్లాట్‌ఫారం మీదికి వచ్చి విసురుగా ఆగింది.

ఆడవాళ్ళ పెట్టెలోంచి, కిటికీ దగ్గిర తలలు. స్టేషనంతా అరుపులూ, గోల.

ఆ గోలలో బొమ్మలు బొమ్మలంటూ ఒకతను పిల్లల్నిచూసి, ఆడవాళ్ళ పెట్టె దగ్గిర ఆగి గట్టిగా అరుస్తున్నాడు. కిటికీ దగ్గిర కూచున్న ఆవిడ పిల్లల్నితీసుకు మూటవిప్పి తిండి అందిస్తూ ఛీ, పో అం కసిరింది. ఆ గొంతువిని, బొమ్మల్లోని మేక బొమ్మలు నాలుగు తొందరగా ఏరి ఇల్లమీద పిల్ల ముందు పడేసి చక్కాపోయాడు అతను.

రైలు సింహంలా అరుస్తూ, కదిలింది. ఆకూతకి పిల్ల భయంతో, అరనగానే పిల్లని గుండెలకి అదుముకుంటూ ఆ బొమ్మల్ని చూసి ఛీ పో అంటూ ప్లాటుఫారంవైపు అదోలా చూసింది ఆవిడ.

రంగన్న కాసుల్ని చూసి చెయ్యి ఊపుతూ ఆనందంగా నవ్వాడు.

"రంగా" అంటూ కేకవేసింది కాసులు. ఆ రైలు రొదలో ఆ గాలిలో ఆ మాటలు కలిసిపోయాయి. రంగన్నని వదిలి రైలు తొందరగా వెళ్ళిపోయింది. 000

"నవ్వు నాలుగిందాలచేటు"

అన్నారు పెద్దలు. ఇది "కారణములేని నగవుకు" మాత్రమే వర్తిస్తుంది. "నవ్వితే నవ్వండి" పుస్తకం చదివేవారికి వర్తించదు. ఎందుకంటే దాన్నిండా హాయిగా నవ్వుకోడానికి శ్రీ ముళ్ళపూడి వెంకటరమణ సవాలక్ష కారణాలు రాశారు. మొదటి ప్రచురణలో లేనివికూడా బాపు బొమ్మల రూపంలో వున్నాయి. అందుచేత అర్జంటుగా ఓ పుస్తకం కొనేసి ఎమర్జెంటుగా "నవ్వితే నవ్వండి" (మాకేం అభ్యంతరంలేదు)

దీని ఖరీదు రూపాయిన్నరే. రిజిష్టర్డ్ పోస్టులో తెప్పించుకోడానికి మరో 68 నయాపైసలవుతుంది. మొత్తం 218 నయాపైసలు (లేక రెండురూపాయిల 18 నయాపైసలు) ఈ చిరునామాకు మనియార్డరు చేసి మీరు

"నవ్వితే నవ్వండి"

జ్యోతి బుక్స్
బకింగ్‌హాంపేట పోస్టు,
విజయవాడ-2



## [illegible]

### జూన్

1. హిమాలయంలోనేకాదు హిమం వుండేది;
వనితామణుల వదనాలలో సైతం
హిమానీ స్నో వుంది,

2. శ్వేతముక్తామణుల కన్న
స్వేదముక్తామణులకే జాస్తిధర
అంటాడు సామ్యవాది

3. శూన్యానికి కూడా ప్రయోజనం వుంది;
లోహమూ శూన్యమూ కలసి
పాత్రగా పరిణమిస్తున్నది.

4. వారనారికి నాణ్యమే ప్రాణము

5. అతివల అధరాల మీద వుండేది
అమృతంకాదు, అది అనృతం,

6. వాడన్నిటికీ నీళ్ళు వదిలాడు
విస్కీకూడా నీటుగా
త్రాగుతున్నా డందుకని.

7. ముందుగాపూజించేదివెనకయ్యను.

8. కాంతుని ప్రార్థనా లాపాలకు
కాంత నిలువంబడలేక
అడ్డం పడింది.

9. మనిసిలో కడకు మిగిలేది
ఆద్యంతం మటుకేను,

10. చిలువకన్నా అపాయకరం చెలువ

11. ఒకానొకప్పుడు అంటరానివాళ్ళు
మాలవాళ్ళు నామాల వాళ్ళున్నూ.

●

12. బంగుళూరు = బంగళాలూరు.

13. మానవతులందరూ ఈ నాడు
సమానవతులు కా గోరుతున్నారు.

14. పాములు, పావులు చేసేవి
పాప కార్యాలు

15. తార కాదగిన స్త్రీ ఒకరకం
దారకాదగిన స్త్రీ మరోరకం